1946. (18) [1/606-అపరిశోధితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఆకలి గొన్న వారికి కడుపునిండా అన్నం పెట్టటం అన్నిటి కంటే ఉత్తమ మైన 'సదఖహ్, మానవులైనా, జంతువులైనా." (బైహఖీ-షు'అబిల్ ఈమాన్)

=====

## ٨- بَابُ صَدَقَةِ الْمَرْأَةِ مِنْ مَّالِ الزَّوْجِ

## 8. భర్త ధనం నుండి భార్య చేసే ఖర్చు

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

١٩٤٧ - [ ١ ] ( متفق عليه ) (٦٠٧/١)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا أَنْفَقَتِ الْمَرْأَةُ مِنْ طَعَامِ بَيْتِهَا غَيْرَ مُفْسِدَةٍ كَانَ لَهَا أَجْرُهَا بِمَا أَنْفَقَتْ وَلِزَوْجِهَا أَجْرُهُ بِمَا كَسَبَ. وَلِلْخَازِنِ مِثْلُ ذَلِكَ لَا يَنْقُصُ بَعْضُهُمْ أَجْرَ بَعْضٍ شَيْئًا".

1947. (1) [1/60-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఒకవేళ ఎవరైనా స్త్రీ తన ఇంటి అన్నంలో నుండి ఖర్చుచేస్తే, 'సదఖహ్ చేస్తే వృథా ఖర్చుచేసే ఉద్దేశం లేకుండా ఉంటే ఆమెకు 'సదఖహ్ పుణ్యం లభిస్తుంది. ఆమె భర్తకు దాని సంపాదన పుణ్యం లభిస్తుంది. అదేవిధంగా కోశాధి కారికి కూడా పుణ్యం లభిస్తుంది. వారి పుణ్యాలలో ఒకరి పుణ్యం మరొకరి కంటే తగ్గించటం జరగదు. అంటే ప్రతిఒక్కరికీ పూర్తి పుణ్యం లభిస్తుంది. [76] (బు'ఖారీ, ముస్లిమ్)

١٩٤٨ - [ ٢ ] ( متفق عليه ) (٦٠٧/١)

وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا أَنْفَقَتِ الْمَرْأَةُ مِنْ كَسْبِ زَوْجِهَا مِنْ غَيْرِ أَمْرِهِ فَلَهَا نِصْفُ أَجْرِهِ".

1948. (2) [1/607-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "భార్య భర్త అనుమతి లేనిదే అతని ధనంలో నుండి ఖర్చుచేస్తే ఆమెకు సగం పుణ్యం లభిస్తుంది. (బు'ఖారీ, ముస్లిమ్)

76) వివరణ-1947: భర్త భార్యను 'సదఖహ్ దానధర్మాలు చేయవచ్చని అనుమతి ఇచ్చి ఉన్నప్పుడు ఇది వర్తిస్తుంది.

١٩٤٩ - [ ٣ ] ( متفق عليه ) (٦٠٧/١)

وَعَنْ أَبِي مُوْسَى الْأَشْعَرِيِّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْخَازِنُ الْمُسْلِمُ الْأَمِيْنُ الَّذِيْ يُعْطِيْ مَا أُمِرَ بِهِ كَامِلًا مُّوَفَّرًا طَيِّبَةً بِهِ نَفْسُهُ فَيَدْفَعُهُ إِلَى الَّذِيْ أُمِرَ لَهُ بِهِ أَحَدُ الْمُتَصَدِّقِيْنَ".

1949. (3) [1/607-ఏకీభవితం]

అబూ మూసా అష్'అరీ (ర) కథనం: ప్రవక (స) ప్రవచనం: నమ్మకస్తుడైన ముస్లిమ్ గుమాస్తా తన యజమాని ఆదేశం మేరకు సంతోషంతో ఇచ్చి నట్లయితే, అతడు కూడా 'సదఖహ్ చేసేవారిలో ఒకడు.[77] (బు'ఖారీ, ముస్లిమ్)

١٩٥٠ - [ ٤ ] ( متفق عليه ) (٦٠٧/١)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: إِنَّ رَجُلًا قَالَ لِلنَّبِيِّ صلى الله عليه وسلم: إِنَّ أُمِّيْ أُفْتُلِتَتْ نَفْسَهَا وَأَظُنُّهَا لَوْ تَكَلَّمَتْ تَصَدَّقَتْ فَهَلْ لَهَا أَجْرٌ إِنْ تَصَدَّقْتُ عَنْهَا؟ قَالَ: نَعَمْ".

1950. (4) [1/607-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: "ఒక వ్యక్తి ప్రవక్త (స) ను, "నా తల్లి అకస్మాత్తుగా మరణించింది, ఒకవేళ ఆమెకు అవకాశం ఉండివుంటే దానధర్మాలు చేయమని ఆదేశించేది. ఒకవేళ నేను ఆమె తరఫున 'సదఖహ్ దానధర్మాలు చేస్తే ఆమెకు పుణ్యం లభిస్తుందా?" అని విన్నవించుకున్నాడు. దానికి ప్రవక్త (స), 'అవును' అని అన్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

### రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

١٩٥١ - [ ٥ ] ( لم تتم دراسته ) (٦٠٨/١)

عَنْ أَبِيْ أُمَامَةَ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ فِيْ خُطْبَتِهِ عَامَ حَجَّةِ الْوَدَاعِ: "لَا تُنْفِقُ امْرَأَةٌ شَيْئًا مِّنْ بَيْتِ زَوْجِهَا إِلَّا بِإِذْنِ زَوْجِهَا". قِيْلَ: يَا رَسُوْلَ اللهِ وَلَا الطَّعَامَ؟ قَالَ: "ذَلِكَ أَفْضَلُ أَمْوَالِنَا". رَوَاهُ التِّرْمِذِيُّ.

1951. (5) [1/608-అపరిశోధితం]

అబూ ఉమామహ్ (ర) కథనం: హజ్జతుల్ విదా ప్రసంగంలో ఇలా ప్రసంగిస్తూ ఉండగా విన్నాను, "ఏ స్త్రీ కూడా తన భర్త ఇంట్లో అతని అనుమతిలేనిదే ఖర్చు

77) వివరణ-1949: ఈ 'హదీసు'లో నాలుగు విషయాలు పేర్కొనడం జరిగింది. 1. యజమాని ఆదేశమివ్వటం, 2. పూర్తిగా ఇవ్వటం, 3. సంతోషంతో ఇవ్వటం, 4. ఇవ్వమన్న వారికే ఇవ్వటం. గుమాస్తాకు కూడా యజమానిలా 'సదఖహ్ పుణ్యం లభిస్తుంది.

చేయ రాదు.'' ప్రవక్త (స)ను ఓ అల్లాహ్‌ ప్రవక్తా! అన్నం కూడా ఇవ్వ కూడదా? అని ప్రశ్నించగా, అనుమతి లేకుండా అన్నం కూడా ఇవ్వరాదు. ఎందుకంటే అన్నం మన ధన సంపదల్లో చాలా ప్రధానమైనది,' అని అన్నారు.[78] (తిర్మిజి')

١٩٥٢ - [ ٦ ] ( لم تتم دراسته ) (٦٠٨/١)

وَعَنْ سَعْدٍ قَالَ: لَمَّا بَايَعَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم النِّسَاءَ قَامَتِ امْرَأَةٌ جَلِيْلَةٌ كَأَنَّهَا مِنْ نِّسَاءِ مُضَرَفَقَالَتْ: يَا نَبِيَّ اللهِ إِنَّا كَلٌّ عَلَى آبَائِنَا وَأَبْنَائِنَا وَأَزْوَاجِنَا فَمَا يَحِلُّ لَنَا مِنْ أَمْوَالِهِمْ؟ قَالَ: "الرَّطْبُ تَأْكُلْنَهُ وَتُهْدِيْنَهُ". رَوَاهُ أَبُوْ دَاوُد.

1952. (6) [1/608-అపరిశోధితం]

స'అద్‌ (ర) కథనం: ప్రవక్త (స) స్త్రీల నుండి వాగ్దానం తీసు కున్నప్పుడు, ఇస్లామీయ ఆదేశాలను పాటిస్తా మని వాగ్దానం తీసుకున్నారు. అప్పుడు వారిలో ము'దర్‌ తెగకు చెందిన వృద్ధ స్త్రీ నిలబడి, 'ఓ అల్లాహ్‌ ప్రవక్తా! మేము మా తండ్రులకు, కొడుకులకు, భర్తలకు భారంగా ఉన్నాం. మేము వారి ధనంలో నుండి తీసుకో వచ్చా?' అని ప్రశ్నించింది. దానికి ప్రవక్త (స) తాజాగా ఉన్న ఆహారాన్ని మీరు తిన వచ్చును, ఇతరులకు కానుకగా పంప వచ్చును,' అని సమాధానం ఇచ్చారు.[79] (అబూ దావూద్‌)

## اَلْفَصْلُ الثَّالِثُ మూడవ విభాగం

١٩٥٣ - [ ٧ ] ( صحيح ) (٦٠٨/١)

عَنْ عُمَيْرٍ مَوْلَى آبِيْ اللَّحْمِ قَالَ: أَمَرَنِيْ مَوْلَايَ أَنْ أُقَدِّدَ لَحْمًا فَجَاءَنِيْ مِسْكِيْنٌ فَأَطْعَمْتُهُ مِنْهُ فَعَلِمَ بِذٰلِكَ مَوْلَايَ فَضَرَبَنِيْ فَأَتَيْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم فَذَكَرْتُ ذٰلِكَ لَهُ فَدَعَاهُ فَقَالَ: "لِمَ ضَرَبْتَهُ؟" فَقَالَ: يُعْطِيْ طَعَامِيْ بِغَيْرِ أَنْ آمَرَهُ فَقَالَ: "اَلْأَجْرُ بَيْنَكُمَا".

وَفِيْ رِوَايَةٍ قَالَ: كُنْتُ مَمْلُوْكًا فَسَأَلْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم: أَتَصَدَّقُ مِنْ مَّالِ مَوَالِيَّ بِشَيْءٍ؟ قَالَ: "نَعَمْ وَالْأَجْرُ بَيْنَكُمَا نِصْفَانِ" . رَوَاهُ مُسْلِمٌ .

1953. (7) [1/608-దృఢం]

అబీల్ల'హమ్‌ విడుదల చేసిన బానిస 'ఉమైర్‌ (ర) కథనం: మా యజమాని నన్ను మాంసాన్ని ముక్కలుగా చేసి ఎండ బెట్టమని అన్నారు. ఇంతలో ఒక బిచ్చగాడు వచ్చాడు. నేను ఆ మాంసంలో నుండి కొంత అతనికి ఇచ్చివేసాను. ఇది మా యజమానికి తెలిసింది. అతను నన్ను కొట్టాడు. నేను ప్రవక్త (స) వద్దకు వెళ్ళి జరిగినదంతా చెప్పాను. ప్రవక్త (స) మా యజమానిని పిలిపించారు. అతన్ని, 'నీవెందుకు కొట్టావు,' అని ప్రశ్నించారు. దానికి అతడు, ''వీడు నా అనుమతి లేకుండా నా ఆహార పదార్థాలను ఇతరులకు ఇచ్చి వేస్తున్నాడు.'' దానికి ప్రవక్త (స), ''మీ ఇద్దరికీ దాని పుణ్యం లభిస్తుంది,'' అని అన్నారు.

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, ''నేను బానిసగా ఉండే వాడిని, 'నేను నా యజమాని ధనం నుండి 'సదఖహ్‌ చేయ గలనా?' అని ప్రశ్నించాను. ప్రవక్త (స), 'అవును, మీ ఇద్దరికీ సగం, సగం పుణ్యం లభిస్తుంది,' అని అన్నారు.''[80] (ముస్లిమ్‌)

=====

## ٩ - بَابُ مَنْ لَّا يَعُوْدُ فِيْ الصَّدَقَةِ

## 9. 'సదఖహ్‌ ఇచ్చి, తిరిగి తీసుకోరాదు

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

١٩٥٤ - [ ١ ] ( متفق عليه ) (٦٠٩/١)

عَنْ عمر بن الخطاب رضي الله عَنْه قَالَ: حَمَلْتُ عَلَى فَرَسٍ فِيْ سَبِيْلِ اللهِ فَأَضَاعَهُ الَّذِيْ كَانَ عِنْدَهُ فَأَرَدْتُّ أَنْ أَشْتَرِيَهُ وَظَنَنْتُ أَنَّهُ يَبِيْعُهُ بِرُخْصٍ فَسَأَلْتُ النَّبِيَّ صلى الله عليه وسلم فَقَالَ: "لَا

---

78) వివరణ-1951: అంటే భర్త అనుమతిలేనిదే, అతని ఇష్టం లేకుండా అతని ధనంలో నుండి భార్య ఏమీ ఖర్చుచేయరాదు. ఒకవేళ అతని అనుమతి ఉంటే ఖర్చు చేయవచ్చు.

79) వివరణ-1952: తా'జహ్‌ వస్తువులంటే తొందరగాపాడై పోయే వస్తువులు, పప్పు, కూరలు, ఫలాలు తొందరగా పాడైపోతాయి. వాటిని తినగలరు, ఇవ్వగలరు.

80) వివరణ-1953: ఆబిల్లహమ్‌ అంటే మాంసాన్ని తిరస్కరించే వాడు. అంటే మాంసం తిననివాడు. అజ్ఞాన కాలంలో అల్లాహ్‌యేతరుల పేర జిబహ్‌ చేసే జంతువుల మాంసాన్ని తినేవారు కారు. అందువల్లే అతని బిరుదు ఆబుల్లహమ్‌ పడింది. ప్రవక్త (స) అతనికి 'అబ్దుల్లాహ్‌ అని పేరు పెట్టారు. వీరు ప్రవక్త అనుచరుల్లో ఒకరు. వీరి దైవభక్తి పరిస్థితి ఎలా ఉండేదంటే ఇస్లామ్‌కి ముందు దైవేతరుల పేర జిబహ్‌ చేయబడిన జంతువు మాంసం తినేవారు కారు. 'ఉమైర్‌ అతని బానిస. 'ఒకవేళ నేను ఆ బిచ్చగాడికి మాంసం ఇస్తే, నా యజమాని కోపగించు కోడు' అని అనుకున్నాడు. అందువల్లే ఇచ్చివేసాడు. అందువల్లే ప్రవక్త (స) మీరిద్దరికీ పుణ్యం లభిస్తుందని అన్నారు. అంటే మీ ఇద్దరికీ వేర్వేరుగా పుణ్యం లభిస్తుంది అని అర్థం.